# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 16 జనవరి 2025 | ■ 8 పేజీలు


## అంబరం.. సంక్రాంతి సంబరం

■ ముగ్గులతో పూదోటలా వాకిళ్లు ■ పతంగులతో యువకులు కేరింతలు

■ ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు ■ భక్తులతో కిక్కిరిసిన ప్రముఖ పుణ్యక్షేత్రాలు..



సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగలను సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఇంటి వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు.. ఆవు పేడతో గొబ్బెమ్మలు చేసి పసుపు కుంకుమలతో అలంకరించారు. పిల్లా, పెద్దా తేడా లేకుండా పతంగులు ఎగురవేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పతంగులు ఆకాశంలో కమనీయ దృశ్యాలు కనువిందు చేశాయి. బుధవారం కనుమ సందర్భంగా రైతులు పశువులను అలంకరించి సాయంత్రం పంట చేల వద్దకు తీసుకువెళ్లి పూజలు చేశారు. పక్షులకు ధాన్యం వేశారు.

# హృదయ వేదన!

## భయపెడుతున్న.. గుండెపోట్లు..

చావు.. పుట్టుకలు దైవాదీనం అంటారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. చావు ఎటువైపు నుంచి ఎలా వస్తుందో కూడా తెలియదు. కొన్ని సంఘటనలు చూస్తే కలో నిజమో అర్థం కాని పరిస్థితి. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు ఎవరు ఎప్పుడు ఎలా చనిపోతున్నారో చెప్పలేని పరిస్థితి. వయసుతో సంబంధం లేకుండా ముంచుకొస్తున్న కార్డియాక్ అరెస్ట్.. ప్రాణాల్ని బలితీసుకుంటోంది. గుండెపోటుతో ఎవరైనా మరణించారు అనే వార్త వినగానే చాలా మందిలో కలవరం మొదలవుతోంది. ఎవరికైనా గుండెపోటు వచ్చిందంటే చాలు.. తమకూ ఏదో అయిపోతుందని ఆస్పత్రి బాట పడుతున్నారు. ఊబకాయం, గతంలో ఉన్న శారీరక శ్రమ లేకపోవడం, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఎక్కువ మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ఆహార నియమాలను పాటిస్తూ.. వైద్య సలహాలు పాటిస్తే.. ఎలాంటి సమస్య ఉండబోదని వైద్యులు చెబుతున్నారు.

■ ప్రభాత సమాచారం
ఆదిలాబాద్

- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- రోజు రోజుకూ పెరుగుతున్న ఆధునిక వైద్య సదుపాయాలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా

5 లో

## లయ తప్పుతున్న లబ్‌డబ్



■ నేటి నుండి లబ్ధిదారుల జాబితా తయారీ
■ 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన
■ 21 నుంచి 25వరకు గ్రామ, వార్డు సభలు
■ సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004251939
■ జనవరి 26 నుంచి పథకాలు అమలు
■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

## పథకాల అమలుకు పటిష్ట కార్యాచరణ..

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

గత ప్రభుత్వం కంటే ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు పేదింటి ఆడ బిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దన్న పాత్రలో నిలిచిందని అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.



## తీర్థ యాత్రలో విషాదం

నిర్మల్ జిల్లా భైంసా నుంచి యూపీలోని బృందావన్ క్షేత్ర సందర్శకు వెళ్లిన యాత్రికుల బస్సు అగ్ని ప్రమాదానికి గురవడంతో ఒకరు సజీవ దహనం అయ్యారు. వివరాల్లోకి వెళ్లే.. నిర్మల్ జిల్లా ముధోల్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 50మంది ఈనెల 1న బస్సులో తీర్థయాత్రకు బయలుదేరివెళ్లారు. ఈ క్రమంలో వారు యూపీలోని బృందావన్ క్షేత్రానికి చేరుకుని దర్శనానికి వెళ్లారు. ఇంతలో బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే అనారోగ్యంతో బస్సులోనే ఉండిపోయిన కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన వృద్ధుడు సిలెం దురుపతి(63) సజీవ దహనమయ్యాడు. పోలీసులు, ఆర్ఎస్ఎస్ శ్రేణులు వారిని రాష్టానికి పంపే చర్యలు చేపట్టారు. సహాయక చర్యలపై స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ అడిగి తెలుసుకున్నారు.

■ యాత్రికుల బస్సుకు అగ్ని ప్రమాదం
■ యూపీలో బృందావన్‌లో ఘటన
■ కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన యాత్రికుడి సజీవ దహనం
■ మిగతా వారంతా సురక్షితం..
■ బస్సు, యాత్రికుల సామగ్రి దగ్ధం
■ యాత్రీకులకు వసతులు కల్పించిన ఆర్ఎస్ఎస్, వ్యాపార సంస్థలు..
■ యాత్రికుల యోగ క్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే రామారావు
■ రక్షణ చర్యలు వేగవంతం చేయాలి
■ యాత్రికుల వివరాలను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే



## పర్యావరణ పరిరక్షణ, ప్రజల సౌకర్యార్థం

# అటవీ శాఖ ఆధ్వర్యంలో 'జంగల్ సఫారీ'

- వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం కృషి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- జంగల్ సఫారీని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశిష్

**మంచిర్యాల, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
వన్యప్రాణుల అడుగుజాడలు, అరుదైన పక్షులు, వేలాది రకాల వృక్షజాతులను వీక్షిస్తూ ప్రయాణం చేయడం మధురానుభూతి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే దంపతులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. మంగళవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ రేంజ్ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని హాజీపూర్ మండలం ర్యాలీ గద్పుర్ గ్రామ అటవీ ప్రాంతంలో జంగిల్ సఫారీ (వైల్డ్ లైన్) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా శిలఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి జంగిల్ సఫారీని ప్రారంభించారు. అటవీ శాఖ వాహనంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు, అటవీశాఖ అధికారులతో జంగిల్ సఫారీ రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అటవీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఎన్నో రోజులుగా లక్షట్ పేట్ రేంజ్ కవ్వాల్ టైగర్ జోన్ హాజీపూర్ మండలం ర్యాలీ గడ్పూర్‌లో అనుమతి కోసం కృషిచేసిన అటవీ అధికారులను అభినందించారు. జిల్లాలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ర్యాలీ గడ్పూర్‌లో జంగిల్ సఫారీనీ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అటవీ సంపద కాపాడేందుకు అటవీ అధికారుల కృషి అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో పర్యాటక కేంద్రంగా అవతరించబోతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఎఫ్ ఆశిష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా లక్షిత్ పేట కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పులుల సంచారం ఉందన్నారు. అంతేకాకుండా నెమళ్లు, దుప్పులు, జింకలు, అరుదైన పక్షులు ఈ అటవీ ప్రాంతాల్లో ఉండడం విశేషం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో వన్య ప్రాణుల సంరక్షణ కోసం నిరంతర గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ర్యాలీ ఘాడ్‌పూర్‌లో జంగిల్ సఫారీ కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. పర్యాటకులకు మరింతగా ఈ అటవీ ప్రాంతం అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు అడవుల సంరక్షణ, వన్యప్రాణులను కాపాడుకోవడం, వినోదంతో పాటు విజ్ఞానం అందించడానికి ప్రాముఖ్యత సంతరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధీనంలోని

# వాహనాలకు వేలం

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం..



**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
వివిధ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలను బహిరంగ వేలంకు జిల్లా న్యాయస్థానం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సన్నాహాలు చేస్తున్నట్లు మంగళవారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. కాగా పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులు ఆరు నెలల్లోగా సంబంధిత వాహన ధ్రువపత్రాలు చూపించి తిరిగి పొందడానికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలోని 21 పోలీస్ స్టేషన్ లలో వివిధ నేరాలకు సంబంధించినవి, దొరికిన ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న వివిధ రకాలైన 73 వాహనాలకు త్వరలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన నెంబర్లు, ఇంజన్ నెంబర్లు, సంబంధిత పోలీస్ స్టేషన్ లు తెలుసుకోవడానికి జిల్లా పోలీస్ అధికారిక ట్విట్టర్ ఖాత, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం అదనపు ఎస్పీ కార్యాలయం లేదా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి. మురళి 8712659962 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# పండపూట ముగ్గులు వేసి వినూత్న నిరసన



**ఇచ్చోడ, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతి వచ్చిందంటే ఇంటి వాకిళ్ళు ముగ్గులతో అందంగా ముస్తాబవుతాయి. రంగు రంగుల డిజైన్‌లతో మహిళలు ఇంటి వాకిట్లో ముగ్గులు వేస్తారు. అయితే ఓ గ్రామంలో పలువురు గ్రామస్తులు సంక్రాంతి ముగ్గులు వేసిన ప్రభుత్వంపై నిరసన తెలిపారు. రైతు భరోసా గోవిందా.. తులం బంగారం గోవిందా.. రైతు రుణమాఫీ గోవిందా.. రూ.4 వేల పింఛను గోవిందా.. మహాలక్ష్మి రూ. 2,500 గోవిందా.. ఆరు గ్యారంటీలు గోవిందా.. కాంగ్రెస్ పార్టీ గోవిందా.. అంటూ ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్తులు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఆరు గ్యారంటీలను నమ్మి మోసపోయామని, వంద రోజులో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని, రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తానని చెప్పి రెండు సీజన్లు ఎగగొట్టాడు అని, రుణమాఫీ కాలేదని, ఆరు గ్యారంటీలు బోగస్ అయ్యాయని అన్నారు. రైతు భరోసా రాక పండుగ చేసుకునేదెట్లా అంటూ ఇంటి ముందు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ విషయాలను ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ వీడియో పోస్ట్ చేసింది.

# రైతులను అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వం

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అప్పుల పాలు చేస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనతో మండలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇది గమనించిన పోలీసులు ఆందోళన కారులను అరెస్టు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన సద్దుమణిగింది. అంతకు ముందు బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన రైతు రుణమాఫీ, రైతు బంధు అందించడంలో విఫలం అయిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రైతులను పూర్తిగా మోసం చేసిందని మండిపడ్డారు. అందుకు వారికి మద్దతుగా ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. రైతు సమస్యలపై ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను అని విధాలా కేసీఆర్ ఆదుకుంటే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అప్పుల పాలు చేసి, వారి కుటుంబాలలో ఆర్థిక సంక్షోభాన్ని నింపుతుందని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో జరిగిన కబడ్డీ ముగింపు పోటీల్లో ఆమె పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. వాంకిడి రాజ్ గొండ్ జట్టుకు మొదటి బహుమతి 30 వేలు, మాణిక్ గూడ జట్టుకు ద్వితీయ బహుమతి కింద5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏఎంసీ చైర్మన్ అలీబిన్ అహ్మద్, బాబాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ, తదితరులున్నారు.

# నిగ్వలో మనుబోతు మృతి



**కుభీర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలం నిగ్వ గ్రామ అటవీ శివారులో మంగళవారం మనుబోతు మృతి చెందింది. అటవీ శాఖ అధికారులు పశువుల వైద్యులు ఘటనా స్థలాన్ని సందర్శించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ప్రకాశ్ మాట్లాడుతూ రెండు మనుబోతులు కొట్లాడుకోగా ఒకదానికి తీవ్ర గాయాలై మృతిచెంది ఉంటుందని తెలిపారు.

# గోదావరికి గంగా హారతి

**బాసర, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గోదావరి నది తల్లికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి నది మొదటి ఘాట్ వద్ద ఆలయ వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరికి హారతినిచ్చారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిపటాల పంపిణీ



**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ ఆవరణలో వాసవి క్లబ్ సభ్యులు చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. చిన్నారులు పతంగులు గాలిలోకి లేపడంతో సందడి నెలకొంది. వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు శ్రీనివాస్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ మూర్తి, కోశాధికారి కిషోర్, స భ్యులు వేణుగోపాల్, రవీందర్, జగదీష్, శ్యామ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ.....**
పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వాసవి క్లబ్ సేవలను మరింత విస్తరించాలని, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

■ 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన ■ 21 నుంచి 25వరకు గ్రామ, వార్డు సభలు
■ గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు ■ అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దిశానిర్దేశం
■ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 ఏర్పాటు

**నిర్మల్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ. 12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి, గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో అర్హులకు పథకాలు



అందేందుకై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు, ఎపిఎంలు, అధికారులచే సమన్వయ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీకై క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో తాహసిల్దారులను, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో అదన కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, నిర్మల్ బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాని, కోమల్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా ఒకరికి.. గాయాలు



**సారంగాపూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నిర్మల్–అదిలాబాద్ పాత 7 నెంబర్ రహదారి పై బుధవారం ధ్యంగాపూర్ గ్రామం వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడి ఒకరికి గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరడిగొండ మండలం వడూర్ గ్రామనికి చెందిన మల్లెపూల నర్సయ్య కారులో  నిర్మల్ వైపు వస్తుండగా డాంగ్యపూర్ శివారులో కోతుల గుంపు అడ్డు రావడంతో సడన్‌గా కారును కుడి వైపు వేగంగా తిప్పగా, కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొని బోల్తా పడింది. అందులో ఉన్న నర్సయ్య మనమడు గౌతమ్(13)కు గాయాలయ్యాయి. నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి





**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాలలో బుధవారం కళా సారథి కళాకారులచే నిర్వహించే అవగాహన కార్యక్రమాలను ఆదిలాబాద్ జడ్పీ సమావేశం మందిరం నుంచి ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. జాతీయ ఆరోగ్య పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, డీఎంహెచ్ఓ నరేందర్, డిఏఓ శ్రీధర్, ఆర్టీవో శ్రీనివాస్, తదితరులున్నారు.

# కమిటీల పేరుతో కాలయాపన

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కేశవరావు..



**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ రిజర్వేషన్ అమలుకు కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరావు ఆరోపించారు. బుధవారం అసిఫాబాద్ మండలం చిరకుంట గ్రామంలో నిర్వహించిన దండోరా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల గుండెచప్పుడు వినిపించేందుకు లక్ష డప్పులతో ఆట, వేయి గొంతులతో పాట కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొందరి అవకాశవాదులకు ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అన్ని రాష్ట్రాల కంటే ముందుగా అమలు చేస్తానని మాట ఇచ్చి కాలయాపన చేయడం సరి కాదన్నారు. హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమానికి మాదిగ విద్యార్థులు,యువకులు, కదలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి



**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
వాహనదారులు నిబంధనలు పాటించాలని సిఐ రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, రాంగ్ రూట్,హెల్మెట్ ధరించని 50 వాహనాలతో పాటు వాహదారులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వాహన దారులు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు వ్యాలిడిటీ కలిగి ఉండాలన్నారు. రాంగ్ రూట్ వెళ్లడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని తద్వారా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహన చోదకులు డ్రైవింగ్ పై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

# బౌద్ధధమ్మ పరిషద్ పోస్టర్ల ఆవిష్కరణ

**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
ఫిబ్రవరి 8, 9 తేదీలలో మహారాష్ట్రలోని కిన్వట్ పట్టణ కేంద్రంలో జరిగే జాగతిక బౌద్ధ ధమ్మ పరిషద్ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను క్యాంపు కార్యాలయంలో ఇంద్రవెల్లి మండలం భీం ఆర్మీ, దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్ తదితరులున్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతి పండగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన ముగ్గుల పొట్టి కార్యక్రమం పోటాపోటీగా కొనసాగింది. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో  మాజీమంత్రి జోగు రామన్న కార్యకర్తలతో  పేపర్ పతంగి ఎగురవేస్తూ కార్యకర్త ఉత్సాహంగా పాల్గొన్నారు.. అనంతరం ముగ్గుల పోటీలో కొనసాగించారు.  పోటీలో పాల్గొన్న వారికి మొదటి ప్రైజ్ 11వేలు, రెండవ ప్రైస్ ఆరు వేలు, మూడవ ప్రైజ్ మూడు వేలతో పాటు మరో 7గురికి, 7వేల రూ,ప్రోత్సాహక బహుమతి తో పోటీలలో పాల్గొన్న మరో 200 మంది మహిళలకు  కన్సోలేషన్ ప్రైజ్ లను అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు అభినందనలతో పాటు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోగురామన్న  మాట్లాడుతూ.. జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక క్రీడా కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువకులను ప్రోత్సహిస్తూ క్రికెట్ కబడ్డీ పోటీలను సైతం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సంక్రాంతి పర్వదినాన మహిళలకు సైతం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతి ఒక్కరు స్నేహభావాన్ని



పెంపొందించుకోవడం ముఖ్య ఉద్దేశమన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి ప్రతి పథకాన్ని మహిళల పేర్ల మీద ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో  అధ్యపకురాలు అనిత, విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, గంధ్రత్ రమేష్, దమ్మ పాల్, కొండ గణేష్, వెనుగంటి ప్రకాష్, అశోక్ స్వామి, బట్టు సతీష్, దేవుధాష్, పరమేశ్వర్, ప్రేమల పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

■ నేటి నుండి లబ్ధిదారుల జాబితా తయారీ ■ 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన ■ 21 నుంచి 25వరకు గ్రామ, వార్డు సభలు ■ సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 18004251939 ■ జనవరి 26 నుంచి పథకాలు అమలు ■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అమలు పై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం జిల్లా పరిషత్ సమావేశం మందిరం లో బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్ మర్మట్‌తో కలిసి సంబంధిత అధికారులు సీఈఓ, మున్సిపల్ కమిషనర్, సివిల్ సప్లై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రత్యేకాధికారులు, వ్యవసాయ సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ పక్కా ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా ప్రభుత్వం నిర్దేశించిన టైమ్ లైన్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబందించిన ఫిర్యాదులు, ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో లబ్దిదారులు ఈ టోల్ ఫ్రీ నం. 18004251939నకు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుల విభాగం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విభాగము ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ క్రింద తీసుకున్న సింగరేణి, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కొరకు తీసుకున్న భూముల వివరాలు జాబితాలో తీసుకోకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 97 శాతం పూర్తి అయిందని, మిగతా వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారి జాబితా పై మరొక్కసారి క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని తెలిపారు. ఇన్చార్జ్ మంత్రికి జాబితాను పంపించి అవసరమైన మంజూరు అనుమతులు తీసుకోవడం ద్వారా గణతంత్ర దినోత్సవం రోజున అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రైతు భరోసా పథకం-జిల్లా వ్యవసాయ అధికారి, ఇందిరమ్మ ఇండ్లు-హౌసింగ్ డి.ఈ.ఈ., రేషన్ కార్డులు-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా రవీందర్, సివిల్ సప్లై రేషన్ కార్డులు మహ్మద్ వాజిద్, సీఈఓ జితేందర్ విధివిధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.



## అర్జీలను స్వీకరించిన జిల్లా ఎస్పీ

**ముథోల్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం ఎస్ఐ, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం




**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 15 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షికోత్సవంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బుధవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేను సన్మానించి ఆశీర్వదించారు. వార్షికోత్సవ జాతరకు విరాళంగా రూ. 50 వేలు అందజేశారు. అనంతరం గ్రామంలో నిపాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టౌర్నమెంట్ లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు.

## పేకాట ఆడుతున్న 8మంది అరెస్టు

**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలం లంజన్‌వీర గ్రామ శివారులో బుధవారం కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు వాంకిడి పోలీసులు దాడి చేసి ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకొన్నారు. వారి వద్ద నుండి రూ. 14,400లు నగదు, మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



**కాగజ్‌నగర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన లెండుగురే శ్యామ్ రావుకు మాలి సంఘం నాయకులు అభినందనల వెల్లువలు కురిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలి కులస్తులతో రెండవ సారి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ రావుని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ గోదావరిఖని లారి అసోసియేషన్ ప్రధానకార్యదర్శి, మాలి సంఘం నాయకులు గుర్లె బాబురావు పద్మ, కౌటల మండలం నందికొండ గ్రామస్థులు మోర్లె వెంకటేష్, శోభ, రెబ్బెన మండలం పుంజు మెరగుడ గ్రామస్థులు కాశయ్య, విజయలక్ష్మి, చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామస్తులు మాలి సంఘం నాయకులు, శ్రీనివాస్ ఉన్నారు.



## డ్రైవర్లకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**బెజ్జూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని లంబాడిగూడ వారసంత చౌరస్తాలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతల పై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



- జిల్లాలో అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు కృషి చేయాలి..
- రేషన్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర సంక్షేమ పథకాలపై కలెక్టర్ సమీక్ష


**తాండూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించుటకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర సంక్షేమ పథకాలు అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీస పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారి వార్షిక ఆదాయం రూ.లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదన్నారు. ఏడున్నర ఎకరాల మెట్ట / మూడున్నర ఎకరాల తరి భూమి లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. రేషన్ కార్డుల కోసం పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పథకాల వారీగా అధికారులను నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఈజీఎస్ క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. పెద్దనాపల్లిలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్, ఉప తహసీల్దార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్

# కమిటీ అభివృద్ధి కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



**ఇంద్రవెల్లి, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృ ద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం పేర్కొన్నారు. బుదవారం మండలంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పలు అంశాలపై చర్చిం చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రతి ఒక్క డైరెక్టర్‌లు సమన్వయంతో పనిచేస్తూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. నూతన పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జహీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ్‌నాథ్, మసూద్, దుధ్‌రం, కొమరయ్య, జితేందర్, మడవి శేష్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సోన్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోన్ మండలం గంజాల్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై గోపి వివరాల ప్రకారం వెంకట్‌కు నిర్మల్ పట్టణం వైఎస్సార్ కాలనీలో మహిళతో గొడవ జరిగింది. ఆమె పంచాయతీకి పిలిపిస్తానని చెప్పగా భయా నికి గురైన వెంకట్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**బెల్లంపల్లి, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో అక్రమంగా రైల్లో తరలిపోతున్న 19.5 క్వింటాళ్ల రైసును బుధవారం రాత్రి ఆర్ పి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. రైస్‌ను తరలిస్తున్న ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. కాగజ్నగర్ ఆర్పిఎఫ్ సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం.. బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో రామగిరి ప్యాసింజర్‌లో అక్రమంగా తరలిస్తున్న 19.5 క్వింటాళ్ల రేషన్ బియాన్ని పట్టుకున్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ఉట్నూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పాటు పడుతోందన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను సకాలంలో బ్యాంకులలో జమ చేసుకొని, ఆ డబ్బులను వృథా చేయకుండా మంచి పనుల కోసం వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




**ఆదిలాబాద్, 15 (ప్రభాత సమాచారం)**

ఆధునిక జీవనశైలి.. యువతకు పెనుముప్పుగా మారు తోంది. కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులన్న శ్రీశ్రీ మాట.. ఇప్పుడు అందరికీ వర్తిస్తోంది. ఒత్తిడి, జీవన శైలి, కాలుష్యం..ఇలా కారణాలు ఏమైనా.. చిన్న వయసులోనే శరీరానికి ముసలితనం వచ్చేస్తోంది. పైకి మిలమిలా మెరిసిపోతున్నా.. లోపల అవయవాలన్నీ గుల్లబారిపోతున్నాయి. రోజుకో గుండెపోటు.. అది కూడా యువతకే ఎక్కువ. ఇటీవల కాలంలో నిత్యం ఇలాంటి ఘట నలే.. ముఖ్యంగా కరోనా తర్వాత యువ గుండెకూ గాయాల పాటు తగులున్నది. 40 ఏళ్ల లోపు వారు సైతం గుండెపోటు బారిన పడటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఎవరైనా ఆత్మీయులు గుండెపోటుతో మరణించినా.. సెల బ్రెటీలు అలాంటి మరణాలకు గురైనా చాలా మంది తమలో తాము మదన పడుతున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు నిం డిన వారిలో ఎన్నో సందేహాలు..! అప్పటికీ వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్న వారు మరో సారి వైద్యుని వద్దకు వెళుతున్నారు. ఆపేసిన వాకింగ్‌ను తిరిగి మొదలు పెడుతున్నారు. ఆందోళనకు గురైన రోజున.. రేపటి నుంచి ఆహార నియమాలు పాటించడంతో పాటు, శారీరక శ్రమకు తగిన సమయం కేటాయించాలి. దురలవాట్లు మానుకోవాలి.. అంటూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ మూడు రోజుల తరువాత మామూలే..! హడావిడిగా వాకింగ్ షూలు కొంటున్నారు. ఓ వారం పాటు వాకింగ్‌కు వెళుతున్నారు. తర్వాత వాటిని వదిలేస్తున్నారు. మళ్లీ ఏదో ఒక వార్త విన్నప్పుడు ఆందోళనలు పడడం సర్వసాధారణంగా మారి పోయాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ లో వచ్చిన అనూహ్య మార్పులు జిల్లాలో అనేక మంది ఉన్నత తరగతికి చెందిన వారి జీవితాలు తల్లకిందులు చేశాయి. దీంతో ప్రైవేటు ఆసుప త్రుల్లో గుండెపోటుతో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది ఏ స్థాయిలో ఉం దంటే ఛాతిలో నొప్పిగా ఉందని ఏ ప్రైవేటు డాక్టర్ వద్దకు వెళ్లినా అడుతున్న మొట్టమొదటి మాట రియల్ ఎస్టేట్‌లో ఎంత పెట్టుబడులు పెట్టావేంటీ..? అని అడుగుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మారుతున్న శారీరక సమస్యలు అందరినీ వ్యాయామానికి దూరం చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు గతంలో ఇంట్లో వంటి చేసి..దుస్తులను ఉతికి..పల్లెల్లో అయితే పొలం పనులు కూడా చేసినా అలసిపోయే వారు కాదు. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో చాలా పనులు ఎలక్ట్రానిక్ మిషిన్లే చేస్తున్నాయి. ముఖ్యంగా జీవితాల్లో వస్తున్న సమస్యలు ప్రతి ఒక్కరిలోను ఆందోళనలను పెంచుతు న్నాయి. ఈ ఆందోళనల కారణంగానే కడుపులో యాసిడ్‌లు ఉత్పత్తి జరిగి గ్యాస్ కారణంగా ఛాతీ పట్టేయడం సర్వసాధారణంగా మారుతున్నాయి. గ్యాస్ వచ్చిన ప్రతిసారీ ఛాతి నొప్పని చెబుతున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు నెలల వ్యవధిలోనే దాదాపు 15మంది గుండె పోటుతో మృత్యువాత పడ్డారు. వీరిలో యుక్త వయస్సు గల వారితో పాటు ప్రముఖ వైద్యులు కూడా ఉండడం విస్మయానికి గురిచేస్తోంది.. ఏదైమైనా ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదనే విషయాన్ని కచ్చితంగా నమ్మాలి. ఎన్ని డబ్బులు సంపాదించినా.. ఎంత ఉన్నత హెూ దాలో ఉన్నా.. గుండె పోటు వస్తే ఎవరూ చేసేదేమీ లేదనే విషయం గ్రహించాలి.



# దేవునికి మొక్కులు

### 2 కిలోల నూనె తాగిన మహిళ

**నార్నూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో మొక్కులు తీర్చుకోవడం కోసం ఓ మహిళ ఏకంగా 2 కిలోల నువ్వుల నూనె తాగింది. ఆదిలాబాద్ జిల్లా నార్నూం మండలం ఖాందేవ్ జాతరలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో తోడసం వంశానికి చెందిన నాగోబాయి ఈ సాహసం చేశారు. ప్రతి ఏటా పుష్యమాస పౌర్ణమి రోజున తోడసం వంశానికి చెందిన మహిళ ఇలా నూనె తాగడం ఆనవాయితీగా వస్తుంది. మూడు సంవత్సరాల పాటు ఒకరు నూనె తాగడం ఆచారం. ఈ ఏడాదితో నాగోబాయి మూడోసారి నూనె తాగారు. ఇలా చేస్తే అంతా మంచి జరుగుతుందని నమ్మకం.

# అగ్నిప్రమాదంలో పత్తి దగ్ధం

**బెల్లంపల్లి, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం వీగాం గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన పెద్ది మల్లయ్య అనే రైతు ఇంటి వద్ద షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించింది. దీంతో 70 క్వింటాలు నిలువ చేసి ఉంచిన ప్రదేశంలో సుమారు 10 క్వింటాల్ పత్తి నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.





### ఆదివాసీల సంప్రదాయాలు

## అందరికీ ఆదర్శం కావాలి

**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

గిరిజన ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు అందరికీ ఆదర్శం కావాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం నార్నూర్ మండలంలోని ఖాందేవ్ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా తొడసం వంశస్తుల దర్బార్‌లో పాల్గొని ఖాందేవ్ దేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆశించారు, ఆలయం అభివృద్ధి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తొడసం వంశస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలోనే నాణ్యమైన విద్య



**బెల్లంపల్లి, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

గురుకుల సంక్షేమ వసతి గృహాల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యార్థులతోనే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డ వినోద్ పేర్కొన్నారు. గురుకులాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 పోస్టర్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి గురుకులాలలో చేరాలని సూచించారు. గురుకులాలలో చదివి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు.

## జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**సారంగాపూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలం పొట్య గ్రామ పంచాయతీ పరిధిలోని బంద్రేవు తండాలో నాను మహరాజ్ జాతర ఉత్సవాలకు బీజేపీ శాసన సభ పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి నాను మహారాజ్ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, దావుజీ, ప్రకాష్, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం మైకంలో పురుగుల

## మందు తాగి బలవన్మరణం

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 15 (ప్రభాత సమాచారం)**

గుడిహత్నూర్ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన ఒకరు మద్యం మైకంలో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మచ్చాపూర్ గ్రామానికి చెందిన నైతం పాండు(35)కు 12 సంవత్సరాల కమలాబాయితో వివాహం జరిగింది. పాండు మద్యానికి బానిసై ప్రతి రోజూ మద్యం తాగి వచ్చి తాగిన మైకంలో కుటుంబ సభ్యులను కొట్టేవాడు. బుధవారం మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించిన అర్హుల జాబితా రూపొందించాలి



### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే...

**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్‌లతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈ నెల 21, 22 తేదీలలో గ్రామ సభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ క్రింద తీసుకున్న సింగరేణి, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కొరకు తీసుకున్న భూముల వివరాలు జాబితాలో తీసుకోకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 97 శాతం పూర్తి అయిందని, మిగతా వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారి జాబితా పై మరొక్కసారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని తెలిపారు. ఇన్చార్జ్ మంత్రికి జాబితాను పంపించి అవసరమైన మంజూరు అనుమతులు తీసుకోవడం ద్వారా గణతంత్ర దినోత్సవం రోజున అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రైతు భరోసా పథకం-జిల్లా వ్యవసాయ అధికారి, ఇందిరమ్మ ఇండ్లు-హౌసింగ్ డి.ఈ.ఈ., రేషన్ కార్డులు- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రాణిస్తేనే గుర్తింపు : ఎమ్మెల్యే హరీష్‌బాబు



**బెజ్జూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలపై పట్టు సాధించి రాష్ట్ర స్థాయిలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. మంగళవారం ఆయన కుమరంభీం స్మారక కబడ్డీ, వాలీబాల్ క్రీడల ముగింపులో పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఇందుకు తనవంతు ప్రోత్సాహం అందజేస్తానన్నారు. క్రీడలకోసం ప్రభుత్వ స్థలాన్ని క్రీడాస్థలంగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయ కులు మనోహర్, బాపు, విజయ్, వెంకటేష్, వసీఖాన్, భిక్షపతి, రాజేష్, బాలకృష్ణ, తుకారాం, రాజన్న పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**సిరికొండ, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అన్ని రకాలుగా మేలు చేకూర్చేందుకు ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరమని అన్నారు. ఈ పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 2 లక్షలలోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### మహిళ మెడలో నుంచి

## గొలుసు అపహరణ

**నిర్మల్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ కాలనీలో ఓ మహిళ మెడలో నుండి బంగారు గొలుసు అపహరణకు గురైన ఘటన మంగళవారం రాత్రి జరి గింది. బాధితురాలి వివరాల ప్రకారం మహిళ రాత్రి బస్టాండ్ నుండి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, స్థానిక హనుమాన్ ఆలయం వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి మెడలో నుంచి గొలుసు లాకెళ్లి పోయినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు..

## భార్య మృతి భర్తకు గాయాలు

**బెల్లంపల్లి, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సంక్రాంతి పండగ వేళ రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని గంగారాంనగర్ వద్ద ఆగి ఉన్న లారీని మారుతి ఆల్టో కారు ఢీకొన్నది. ఈ ఘటనలో కారులో ఉన్న భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. బెల్లంపల్లి టూన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్లో మెకానికల్ ఇంజనీర్గా పనిచేస్తున్న అక్కు రాజు, ఆయన భార్య రేణుక, కుమారుడితో కలిసి కారులో హైదరాబాద్ నుండి కాగజ్‌నగర్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో రహదారి పక్కన నిలిపి ఉన్న లారీని అతి వేగంతో కారు ఢీకొట్టింది. ముందు సీట్లో కూర్చున్న భార్య రేణుక (28) అక్కడికక్కడే మృతి చెందింది. భర్త రాజు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## అధైర్యపడొద్దు ఆదుకుంటాం

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ఆపదలో ఉన్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. మండలం గుత్పల గ్రామంలో మంగళవారం అయన పర్యటించారు. గ్రామంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. నీటి కొరత ఉందని, ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. దీనికి స్పందించి గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు.

## కొరటికల్ గ్రామస్తుల మధ్య ఘర్షణ

**నేరడిగొండ, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో మంగళవారం సంక్రాంతి పండుగ పూట ఘర్షణ నెలకొంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొలిటికల్ గ్రామంలో మంగళవారం పలువురు గ్రామస్తుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. పాత కక్షాల కారణంగా గ్రామంలో కొందరు ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు గ్రామానికి చేరుకుని వారికి సర్ధిచప్పి, ఎటువంటి అంవాంఛనీయ ఘటనలు జరగకుండా బందో బస్తు చర్యలు చేపట్టారు.

## భీమదేవర జెండా ఆవిష్కరణ



**సిర్పూర్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా బెజ్జుర్ మండల కేంద్రంలోని కుశ్నపెల్లి గ్రామంలో 23వ భీమన్న దేవర జెండా ఆవిష్కరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం కోడిపే శంకర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు కొడిపే వెంకటేష్, అన్నం మధునయ్య మాట్లాడుతూ మన కొలవార్ సంప్రదాయాలు పాటించి ఘనంగా భీమాదేవార జెండా పండుగ ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## అడనేశ్వేర్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### భారత దేశ సంస్కృతి, ఔన్నత్యం పాయల్ శంకర్

**ఆదిలాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని అడనేశ్వర సేవా శ్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో అడానేశ్వర్ 38వ మహా సమాధి దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం భక్తులు భక్తి శ్రద్ధల నడుమ జరుపుకున్నారు. గత వారం రోజులుగా శ్రీ సద్గురు అడనేశ్వర్ గ్రంథ సప్తాహ నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయి ముందుగా సద్గురు అడనేశ్వర మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేసి, మహా హారతి అందచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి, ఔన్నత్యం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటోందని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆశ్రమ అభివృద్ధికి, రోడ్ సౌకర్యం మంజూరుకి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి, ప్రవీణ్, మురళీధర్ పాల్గొన్నారు.




**ఆసిఫాబాద్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మకర సంక్రాంతి పర్వదినాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని మహిళలు తమ ఇళ్ల లోగిళ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేసి అందంగా తిర్చిదిద్ది గొబ్బెమ్మలను పూలతో అందంగా అలంకరించి ముగ్గుల మధ్యలో పెట్టారు. పిండి వంటలను తయారు చేశారు. అయ్యప్ప ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించి దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు తమ ఇళ్లలో ప్రత్యేక నోములు నోచుకుంటూ వాయినాలను ఇచ్చిపుచ్చుకు న్నారు. అలాగే యువకులు, చిన్నారులు పతంగులు ఎగురవేసి ఆనందంగా గడిపారు. బాబాపూర్ గ్రామం లో నవనిర్మాణ యూత్ ఆధ్వర్యంలో ఎండ్ల బండ్లు, కబడ్డీపోటీలను నిర్వహించారు. ఎండ్లబండి పోటీల్లో మొదటి బహుమతి మంచిర్యాల జిల్లా టేకులపల్లి గ్రామానికి చెందిన మల్లేష్, ద్వితీయ బహుమతి ఆసిఫాబాద్ మండలం దద్పుపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రాజేష్ గెలుపొందారు. అలాగే కబడ్డీ పోటీల్లో మాణిక్‌గూడ మొదటిస్థానం, ద్వితీయస్థానం వాంకిడి జట్టు గెలుపొందాయి. విజేతలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు కొక్కి రాల విశ్వప్రసాద్‌రావు, సింగిల్‌విండో ఛైర్మన్ అలీబీన్ ఆహ్మద్, మాజీ ఎంపీపీలు బాలేశ్వర్‌గౌడ్, మల్లిఖార్జున్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీఛైర్మన్ గాదవేణి మల్లేష్ అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు జబరి రవిందర్, మాజీసర్పంచులు లక్ష్మి,బలరాం, తదితరులు పాల్గొన్నారు.

**ఆయా మండలాల్లో..**

జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఇళ్లముందు వివిధరకాల ఆకృతులతో అందమైన రంగువల్లులు వేశారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేశారు. కనుమ పండగ రోజు మహిళలు వివిధరకాల సామగ్రితో నోముకున్నారు. అనం తరం ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకు న్నారు. సంక్రాంతి సంబరాలు ఆయాగ్రామాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా సంబరంగా జరుపుకున్నారు. పెంచికలపేట మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. దహెగాంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.వాంకిడి మండలకేంద్రలోని ప్రభుత్వ ఆస్పత్రి మైదానంలో కాంగ్రెస్ పార్టీయూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. పోటీల్లో దాదాపు80మంది యువ తులు, మహిళలు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన సెండేపూజకు ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, సౌమ్యకు రెండవబహుమతిగా రూ.3వేలు, లావణ్యకు మూడవ బహుమతిగా రూ.1500లు మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీఅధ్యక్షుడు విశ్వప్ర సాద్‌రావు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపక్‌ముండే, గుర్నులే నారాయణ, మెంగాజీ, దాదాజీ, అంబెడ్కర్ సంఘం నాయకులు దుర్గం శ్యాంరావు, విలాస్, తదితరులు పాల్గొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేశారు. ఇంట్లో పూజలు చేసుకొని నోములను నోముకున్నారు. పండుగ సందర్భంగా వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రెబ్బెన మండంలోని గ్రామాల్లో ప్రజలు మంగళవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ ముంగిట్లో మహిళలు ముగ్గులను వేశారు. అనంతరం నోముకున్నారు.

## తీర్థ యాత్రలో విషాదం




**ముథోల్, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వృందావన్ క్షేత్రంలో తెలంగాణ యాత్రికులకు పెను ప్రమాదం తప్పింది. జనవరి 1వ తేదీన నిర్మల్ జిల్లా ముథోల్ నుంచి యాత్రికులతో బయలు దేరిన బస్సు మంగళవారంఅగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనకి సంబంధించి యాత్రికులు తెలిపిన వివరాలు ఈ విధంగా వున్నాయి. కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన వృద్ధుడు సిలెం దురుపతి (63) సజీవ దహనం అయ్యారని, బస్సుతో పాటు యాత్రికులకు సంబంధించిన సామాగ్రి, దుస్తులు, నగదు, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. బస్సులో దాదాపు 50 మంది యాత్రికులు వృందావన్ క్షేత్ర సందర్శనానికి వెళ్ళారని తెలిపారు. అనారోగ్య కారణాలతో దురుపతి బస్సులోనే ఉండిపోగా అతని సతీమణి మిగతా యాత్రికులతో కలిసి దర్శనానికి వెళ్ళిందని తెలిపారు. దర్శనానికి వెళ్ళి వచ్చే సరికి బస్సు దగ్ధమైవుందని తెలిపారు.

**అండగా నిలిచిన పోలీసులు, ఆర్ఎస్ఎస్ శ్రేణులు..**

ప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన యాత్రీకులకు బృందావన్ పోలీసు అధికారులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆశ్రయం కల్పించారు. యాత్రీకుల కోసం బస ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించారు. వారందరిని సురక్షితంగా బైంసాకు తరలించే ఏర్పాట్లపై అక్కడి ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు చర్యలు చేపట్టారు. పోలీసు అధికారులు సైతం యాత్రీకులకు అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించారు. బృందావన్ క్షేత్రానికి చెందిన పలువురు వ్యాపారస్తులు యాత్రీకులకు దుప్పట్లు, ధరించేందుకు దుస్తులు అందజేశారు.

**రక్షణ చర్యలు వేగవంతం చేయాలని కోరిన ఎమ్మెల్యే రామారావు పటేల్**

బస్సు ప్రమాద ఘటనపై వృందావన్ క్షేత్ర కలెక్టర్, ఎస్పీతో 'ఫోన్ ద్వారా మాట్లాడి యాత్రికుల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్. యాత్రికులను సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాద ఘటన, అక్కడ చిక్కుకున్న యాత్రికుల వివరాలను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి సైతం తీసుకు వెళ్లినట్లుగా సమాచారం. కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి అధికారులతో మాట్లాడి యాత్రికుల తరలింపునకు చర్యలు తీసుకోవాలని సూచించినట్టు సమాచారం.



## ఇండియా లార్జెస్ట్ బియ్యర్డ్ పోటీల్లో మొదటి స్థానం

**మంచిర్యాల, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో జరిగిన మిస్టర్ లర్జెస్ట్ లాంగెస్ట్ బియ్యర్డ్ పోటీలలలో మంచిర్యాల జిల్లా శ్రీ శ్రీ నగర్‌కి చెందిన సురమహేందర్ 1వస్థానంలో నిలిచారు. వివిధ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా పాల్గొనగా మహేందర్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వారిని ఉమ్మడి జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు.

## కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడులు

### పందెం కోళ్లు, నగదు స్వాధీనం

**కౌటాల, జనవరి 15 (ప్రభాత సమాచారం)**

కోడి పందాల స్థావరాలపై దాడి చేసిన పోలీ "సులు పలువురు జూదార్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జనగం గ్రామ పల్లె ప్రకృతి వనం సమీ పంలో మంగళవారం కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ మధుకర్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో 9 మంది జూదరులను అదుపులోకి తీసుకొని మూడు కోడి పుంజులు, రూ.3900 నగదును స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.



# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సీక్వెల్

### హీరో ఎవరంటే..?

గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రోడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.



# దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

# రాజకీయాల్లోకి వస్తా..

## వరలక్ష్మీ శరత్ కుమార్ షాకింగ్ కామెంట్స్

కోలివుడ్ స్టార్ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేసింది. దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత స్ఫూర్తితో రాజకీయాల్లో వస్తానని చెప్పింది. 12 ఏళ్ల క్రితం నటించిన 'మదగజ రాజా' చిత్రం రెండు రోజుల క్రితం విడుదల అయింది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె పై వ్యాఖ్యలు చేసింది. '12 ఏళ్ల క్రితం నటించిన మద గజ రాజా పొంగల్ సందర్భంగా విడుదల కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి.. నేను 'పోడా పోడీ' సినిమా తర్వాత నటించిన రెండో మూవీ ఇదే.. పది ఏళ్లలోనే చాలా మారిపోయింది. నేను ఒకసారి ఎయిర్‌పోర్ట్ అత్యవసరంగా వెళు తుండగా.. కొందరు వచ్చి ఫొటోలు తీసుకున్నారు. అప్పుడు ఒక అతను వచ్చి నన్ను అడిగితే.. నాకు సమయం లేదని చెప్పాను. దీంతో అతను ఫొటో తీసుకోనప్పుడు నట నలోకి ఎందుకు వచ్చారని అన్నాడు. అలాంటి వారికి బదులివ్వాల్సిన అవసరం లేదని అనిపించింది. అయితే నేను రాజకీయా ల్లోకి రావాలను కుంటు న్నాను. కానీ అందుకు ఇంకా సమయం ఉంది. అని అన్నారు. కాగా, ఇటీవల స్టార్ హీరోయిన్ త్రిష కూడా రాజ కీయాల్లోకి ఎంట్రీ ఇస్తానని, తమిళ నాడుకు సీఎం అవుతానని కామెంట్స్ చేసి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది.




# పొంగల్ స్పెషల్..

## జైలర్- 2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్`2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికీ మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

### గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడిరచారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడిరచారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

